పత్రికా ప్రకటన. కాకినాడ, జనవరి 24,2020

45 లక్షల రూపాయల విలువ చేసే నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన రెండు అంబులెన్సులను కాకినాడ సీ పోర్టు వారు జిజిహెచ్ కు అందజేశారని వీటిని పేదప్రజల అత్యవసర వైద్య సేవలు అందజేయడంలో వినియోగించాలని జిల్లా కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు కాకినాడ జిజిహెచ్ తల్లి పిల్లల విభాగం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని అంబులెన్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ కాకినాడ సీ పోర్టు సిఎండి కె.వి.రావు అందజేసిన రెండు అంబులెన్సులు మోస్ట్ అడ్వాన్స్డ వైద్య పరికరాలతో ఏర్పాటు చేసినవని, వీటిని అత్యవసర పరిస్థితుల్లో మినీ ఆపరేషన్ థియేటర్స్ గా ఉపయోగించుకోవచ్చు అన్నారు. కాకినాడ సీ పోర్టు వారు కోటి రూపాయల విలువచేసే 12 వెంటిలేటర్స్ జిజిహెచ్ కి విరాళంగా అందజేశారని వాటి కి అనుసంధానంగా ఈ రెండు అంబులెన్సులను అందజేశారని కలెక్టర్ కొనియాడారు. అదేవిధంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కి వీరు రక్త సేకరణ మరియు వైద్య సేవలు పేదవారికి అందించుటకు ప్రత్యేక వైద్య పరికరాలతో కూడిన అంబులెన్సు అందజేశారని కలెక్టర్ మురళీధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాకినాడ సిటీ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాకినాడ సీ పోర్టు సిఎండి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి నిధులు వెచ్చించడం చాలా గొప్ప సంగతి అన్నారు. అదే విధంగా పేద ప్రజలకు వైద్య సౌకర్యం కల్పించే విధంగా నూతన సాంకేతిక పరికరాలతో ఏర్పాటు చేసిన అంబులెన్సులు ఉపయోగపడతాయన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిజిహెచ్ పరిపాలనాధికారి డాక్టర్ ఎం రాఘవేంద్ర రావు మాట్లాడుతూ పేద ప్రజల ప్రాణాలు కాపాడడానికి అత్యవసర పరిస్థితుల్లో ఈ అంబులెన్సులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాకినాడ జనరల్ హాస్పిటల్ డి సి ఎస్ ఆర్ ఎంఒ డా బి.రాజేశ్వరి, సి ఎస్ ఆర్ ఎం ఓ డాక్టర్ పద్మశశిధర్, ఆర్ ఎమ్ ఓ డా. గిరిధర్, డా. సుధీర్, ఏపీ ఎన్జీవో జిల్లా ప్రెసిడెంట్ బూరిగ ఆశీర్వాదం, కాకినాడ సీ పోర్టు సి ఓ ఓ మెర్ల.మురళీధర్, కె వి సత్యనారాయణ, కెప్టెన్ రవి, జోకబ్, మహమ్మద్ కరీముల్లా, విజయ్, ఆసుపత్రి నర్సింగ్, స్టాప్ సిబ్బంది, ఇతరులు పాల్గొన్నారు.

(సమాచార శాఖ చే జారీ )